
# "తమసోమా జ్యోతిర్గమయ"

## జె.వి.సుబ్రహ్మణ్యం

ఊరు సమిపిస్తూ ఉంటే, ముందు కనిపించేవి దూరంగా ఉన్న నీలి కొండలు. ఆ తరువాత, ఈ వేపున ఉన్న మామిడి తోట. దాన్ని అప్పయ్య గారి తోట అంటారు. ఎన్నడో బతికి బావున్న రోజుల్లో బెంగుళూరు నుంచీ రకరకాల మామిడి అంట్లు తెప్పించి, వేసి, పెంచి, పెద్ద చేశాడు వాటిని అప్పయ్య గారు. ఆయన పోయినా, ఆ పండ్ల రుచి ఆయన చూడకపోయినా, తోట మాత్రం ఆయన పేరుతో మిగిలి పోయింది. ఆయన అన్నగారు నరిశింహ శాస్త్రులు వేదపండితులు. శిష్యులకు భోజనం పెట్టి, వారికి వేద శాస్త్రాలు బోధించేవాడట! కాని ఆయన పేరు తలుచుకునే వాళ్ళెవరూ లేరు!

మొదట్లో అది పెద్ద అగ్రహారం. ఇప్పటికీ దాని పేరు అగ్రహారమే! తీర్చిదిద్దినట్లుగా విశాలంగా ఉన్న వీధులు, ఇంటింటి వాకిటా చెట్లూ, చెట్లకిరువైపులా తిన్నెలూ, మట్టి రోడ్లైనా అందమైన ముగ్గులతో, శుభ్రంగా, ఉండే వీధులు, చూడముచ్చటగా ఉండేది ఊరంతా. ఒక వీధి వీధంతా అగ్రహారికులది. మరో వీధిలో వైశ్యులు.



అలాగే ఒక్కో వీధిలో ఒక్కో తెగ వారు, నాయుళ్ళు, వెలమలు, రెడ్లు, కమ్మవారు..... నాలుగు వీధుల కూడలిలో విశాలమైన ప్రదేశంలో చిన్న మందిరం అదే ఆంధ్రుల అభిమాన దైవం శ్రీరాముల వారిగుడి. శ్రీరామ నవమికి భజనలు ఉత్సవాలు జరుగుతాయి. ఎంత మంది ఒచ్చినా ఆరోజు అందరికి వడ పప్పు పానకం ఇచ్చేవాళ్ళు!

జమిందార్లు– జమిందారీలు అంతర్ధానం కావటం, కాలాను గుణ్యమైన మార్పుల రీత్యా ప్రజల మనఃప్రవృత్తుల్లో గూడా మార్పులు రావడం, పాశ్చాత్య విద్యలు ఆకర్షణీయంగా కనిపించటం, ఉన్న ఊళ్ళో స్వయంగా వ్యవసాయం చేసి కోటం రాక, బతకటం చేతకాక, ఉన్న వూరు ఒదిలి, దూర దేశాలకి వలస పోయారు అగ్రహారికులంతా!..... మా నాన్నగారు బతికి ఉన్నన్నాళ్ళు, అప్పు డప్పుడూ ఒస్తూ పోతూ ఉండేవాడిని. అసలిప్పుడైనా సుబ్బా రెడ్డి గారు, "పొలానికి బేరం ఒచ్చింది. రండి" అని ఉత్తరం రాయక పోతే ఒచ్చే అవసరం ఉండేదికాదు.

మా వంశంలో మూల పురుషుడు కోదండరామయ్యగారు.–

తర్కంలో నిధి అట ఆయన – అగ్రహారాన్ని అందుకొన్న పదహారు మంది పండితుల్లో ఒకడు. కొన్ని తరాల తరువాత పదహారో వంతు నుంచి, నాలుగో వంతుకు పెరిగి, మా నాన్న గారి హయాంలో, మా చదువులు పూర్తయ్యే సరికి సహస్రాంశంగా మారిపోయింది. దాన్ని ఇప్పుడు పూర్ణానుస్వారంగా మార్చాలనే నాసంకల్పం!

అన్నట్టు, మా వూరికి అంటే అగ్రహారానికి, –స్వతంత్రం ఒచ్చి పదేళ్ళైనా, తారు రోడ్లు గాని, బస్సులుగాని లేవు. ఊరికి మూడు మైళ్ళ అవతల మొగిలిగుట్ట దగ్గఱ బస్సు దిగి నడిచి పోవలసిందే! బస్సు దిగి, అప్పయ్య గారి తోట సమీపించే సరికి గత స్మృతులన్నీ గుర్తుకి వచ్చే సరికి, ఎండ ఎంతో తీవ్రంగా ఉన్నట్టు, చెట్లమీది పిందెలెంతో మధురంగాఉన్నట్టూ అనిపించి, కంచె సమీపించ-



సాగాను అరవై ఏళ్ళ వృద్ధుడు కంచెకు ఆవైపు నుంచీ నా వేపే చూస్తూ, మాంచి ఎండలో బయల్దేరారు అయ్యగారు!" అంటూ పలకరించాడు!

మనూరికేనా?"

'అవును'

'ఇంకా కొసెడుంది! గొడుగేనా తెచ్చుకున్నారు గాదు'

ఎందుకో నాకు గొడుగంటే ఇష్టం లేదు. ఎంత ఎండైనాసరే గొడుగు వాడేది లేదు

'మామిడి పిందెలున్నాయి! రుచి చూస్తారా?'

ఈ పల్లీయులు ఎంత ఆర్ద్ర హృదయులు అడక్కుండానే, మామిడి కాయ లిస్తానంటున్నాడీ రైతు బహుశా, నేనెవరైందీ తెలుసేమో!

ఆ మాటే అడిగాను

'చూపు సరిగా ఆనటం లేదు బాబయ్యా'

నేను చెప్పాను

నరశింహ్మాయ్య గారి కుమారుడివా? ఏమనుకోకు బాబయ్యా నేను మీ తాత గార్ని కూడా ఎరుగుదును ఎంత ఎత్తు! ఎంత లావు! మీ నాయన కాడి నించే మీరు పిట్ట మనుసులు!"

మీ నాయనమ్మ పిట్ట మనిషి అయ్యుంటుంది!

* * * * * *

ఇంటికి వచ్చి, కాళ్ళు చేతులు కడుక్కొని, మంచంమ్మీద చేరగిల బడ్డాను ఉసేనమ్మ– ఆమె కెవరూ లేరు, ఒక అన్నతప్ప– ఇల్లు కనిపెట్టుకొని

## 'తమసోమా జ్యోతిర్గమయ'

ఉంటుంది నేను ఒస్తానని తెలుసేమో ఇల్లంతా శుభ్రంగా అలికి ముగ్గులు వేసి ఉంచింది నేనుఉన్న నాలుగు రోజులు, వాళ్ళనాన్నగారి ఇంట్లో పడుకుంటుంది

నిద్రలేచే సరికి, శివయ్య గారి కుమారుడు కృష్ణమూర్తి, –

ఇంటరు ఫెయిలై ఇంట్లో ఉంటున్నాడు– మా నాన్న గారు మిమ్మల్ని పిలుచుక రమ్మంటున్నారు' అంటూ వొచ్చాడు

శివయ్య గారు ఒక్కరే ఇంకా అగ్రహారాన్ని అంటి పెట్టు కొని ఉన్నాడు రెండు గాండ్ల సేద్యం పెండ్లికి, పేరంటానికి ఊళ్ళో ఆయనే దిక్కు

"ఏమంటున్నాడురా మీనాన్న" అన్నాను, మొహం తుడుచుకొంటూ

వాడు నవ్వుతో, 'నేరుగా అక్కడికే రాకుండా, మీ రిక్కడి కెందుకొచ్చారో, అడిగి రమ్మంటున్నారు' అన్నాడు

'సరేపద' అన్నాను

వాకిట్లోనే , ఎదురై 'ఏరా రాముడూ నేనీవూళ్ళో ఉన్నానను కున్నావా? లేనను కున్నావా? అని, నిలదీశాడు

అది కాదు బాబాయి!"

'ఏది కాదోయ్! సరేపదలో పలికి'

ఒచ్చి మంచం మ్మీద కూచునే సరికి, కాఫీ కప్పుతో శాంతమ్మగారు ఒచ్చి "అంతా కులాసేనా?" అంటూ పలకరించింది ఎంతో దగ్గిఱ బంధువు ఒచ్చినట్టు! ఇక్కడ ఈ మనుషుల్లో, ఎంత ఆప్యాయత, ఎంత ఆదరం ఉన్నాయి!

పోలమ్మ ఒక సొరపిందా, ఇన్ని వంకాయలు, పాలూ పట్టుకవచ్చింది !

"ఏం పోలమ్మత్తా! ఎందుకివన్నీ! మా యింట్లో పాలు కూడా లేవనుకున్నావా? అంది శాంతమ్మ-గారు


"మీ ఇంట్లో లేవనా? మా అయ్యగారు ఒచ్చారనిగాని!"

హఠాత్తుగా నక్కొక్క సందేహం ఆవరించింది పొలం అమ్మటమా? మానటమా?రిటైరయింతరవాత ఇక్కడకు వొచ్చి ఎందుకుండగూడదు?ఇంకొక్క పదేళ్ళేగా? కళ్ళు మూసి కొంటే , ఆ మురికి కూపంలొంచి బయట పడి, చక్కటి ఈ ప్రశాంత వాతావరణంలో శేష జీవితం హాయిగా గడిపేయ వచ్చు! ఇక్కడ కులాలు లేవు!మతాలు లేవు!ఒకర్నొకరు అత్తా అని, అన్నా అని, ఎం[illegible] ప్రేమగా పిలుచుకొంటూ కలిసి మెలిసి జీవిస్తారు! సుఖంలో దుఃఖంలో అందరూ భాగం పంచుకుంటారు! ప్రక్క ఇంట్లో ఎవరున్నారో తెలిసి


గృహిణుల ఆదరాభిమానాలు అందుకొన్న
శాంత టిల్టింగ్ వెట్‌గ్రైండర్



santha



ధృఢమైన మోటారుతో పని చేస్తుంది.
నిశ్శబ్దమైన చలనం, 11-12 నిమిషాలలో పిండి
తయారీ, శుభ్రపరచడం ఎంతో తేలిక,
ఆకర్షణీయమైన రంగులతో 1 లీటరు,
$1\frac{1}{2}$ లీటరు, 2 లీటర్ల సైజులలో
అన్ని పట్టణములందు లభించును.

SUVARNA/PUSHPA

కంపెనీ బ్రాంచి ఆఫీస్:
SANTHA INDUSTRIALS
2-146/3 OPP. DURGAMAHAL
PATAMATA VIJAYAWADA-6
OUR SERVICE IS PROMPT. DO NOT INSURE IT.



వెలువడినవి!

* యువతరంలో అసంతృప్తి ఉప్పెన,
అరాచక ధోరణులు, ఇలాంటి ఎన్నో సమస్యలపై
మాదిరెడ్డి సులోచన తాజా ఆఖరి నవల
పద్మవ్యూహం (ఆదివారం సీరియల్) - రూ. 20/-
* మైనంపాటి భాస్కర్
మనీ బాంబ్ (ఉదయం సీరియల్) - రూ. 20/-
* యర్రంశెట్టి శాయి
ఎంతెంత దూరం (జ్యోతి మాసపత్రిక నుంచి) - రూ. 16/-
* పోల్కంపల్లి శాంతాదేవి
ఈ చరిత్ర ఇంకెన్నాళ్ళు (డైరెక్ట్ నవల) - రూ 16/-
* మాదిరెడ్డి సులోచన
శ్రీ నిలయం (పునర్ముద్రణ) రూ 18/-
నెరజాణలు మగధీరులు (పునర్ముద్రణ) - రూ. 16/-

మీకు కావలసిన పుస్తకం ధర M.O. చేయండి.
పోస్టు ఖర్చులకు VPలో పుస్తకం పంపుతాం!
NBH 85/5

నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్, విజయవాడ-520 002

కోవాలనే అవసరం లేనట్టు జీవించే నగర వాసులుగారు వీళ్ళు!

* * * * * *

మరుసటి రోజు పొద్దున నిద్దర్లేచి, శివయ్యా గారింట్లో కాఫీ తాగి నాలుగు వీధులు చుట్టి, అందర్ని పలకరించి వొచ్చాను పొద్దు గుంకిన తరువాత సుబ్బారెడ్డి ఒచ్చి పొలం విషయం మాట్లాడి వెళ్ళాడు. బేరం కుదర లేదు నాలుగు రోజు లుండక తప్పేట్టు లేదు

* * * *

ఆ వీధిలో ఆఖరు ఇల్లే మాది పడమటి చివరని, తూర్పు మొహంగా ఉంటుంది ఇంటి కెదురుగా, వీధి కవతల వైపున ఇండ్లు లేవు దొడ్లు ఉన్నాయి ఇంటి ముందు పెద్ద జువ్వి చెట్టు, ఇంటి వెనక పెద్ద ధిగుడు భావి భావిలోకి వేలాడే ఊడల్తో గట్టున ఓ పెద్ద మఱ్ఱి చెట్టు ఎన్ని ఏండ్లుగా ఉన్నాయో వాకిట్లో జువ్వి చెట్టూ, దొడ్డివైపు దిగుడు భావి, అందుకేనేమో మా యింటి పేరు జువ్వినూతుల వారై పోయింది! భావి పక్కగా వెనక్కు వెళ్ళితే కొండకు దారి, ముందు నుంచి, ఈశాన్యంగా వెళ్ళితే చెరువుకో దారి

* * * *

నేను నిద్దర్లేచేసరికే, ఊసేనమ్మ వచ్చి, కసవు ఊడ్చి, నీళ్ళు చల్లి, ముగ్గు వేసి వెళ్ళిపోయింది లేచి, వాకిట్లోకి వొచ్చేసరికి "దండాలయ్యా!" అంటూ ఒక ఆజానుబాహుడు రోడ్డు కవతలి వైపు నుంచొని ఉన్నాడు ముతక చొక్కా, ముతక పంచె, నల్లటి శరిరం, ఆరడుగుల ఎత్తు ధృఢమైన విగ్రహం! తలకు ఎఱ్ఱటి పాగా, కాళ్ళకు కిఱ్ఱు చెప్పులు. బుంగమిసాలు, వెడల్పైన ఛాతి, పురి తిరిగిన కండలు లోతైన చిన్నటి కళ్ళు సౌమ్య రౌద్రాలు చెరి సగంగా ప్రతిబింబించే వదనం!

ఎవరో నాకు గుర్తు రాలేదు


'నేనండి! వెంకటాయి కొడుకును!అంకులుగాణ్ణి!"

వీడా అంకులు గాడు! అంకులుగాడి పేరు అందఱికీ తెలుసు! వాడు ఒట్టి గజదొంగ పగలు చెప్పి, రాత్రికి వొచ్చి దొంగతనం చేస్తాడని అంటారు "అదుగో అంకులుగాడు వొస్తున్నాడంటే" చిన్న పిల్లలు మారాం చేయటం మాని పాలు తాగుతారని వదంతి! నేను ఎప్పుడూ వాణ్ణి చూడలేదు! పొలం అమ్మి డబ్బు చేసికొన్నానని తెలిసికొని రాలేదు గదా!

'అంకులు అంటే " ఏం చెప్పాలో తోచక, అర్ధాంతరంలో ఆగాను బుంగమిసాల్లోంచి, చిరునవ్వులు వెదజల్లుతో, "అవును . ఆ అంకులు గాణ్నే!" అన్నాడు

ఓరి పిడుగా! నేనేమి అనుకునేది కూడా వీడికి తెలుసా! నా అదృష్టం బావుంది పొలం అమ్మాను-గాను

కొత్త జోడు తెచ్చి నా కాళ్ళ ముందు ఉంచి నిల్చున్నాడు అంకులుగాడు ఆచారం ప్రకారం వెంకటాయి ఏడాదికి ఓ జోడు ఇవ్వాలి!




"మఱి మీ అయ్య ఎందుకు రాలేదు?'

"ఒంట్లో బాగో లేదు అయ్యగోరు!"

"మఱి నువ్వు ఇన్నాళ్ళు వాడలో లేవుగా . ఎన్నాళ్ళయి వొచ్చి?"

"ఏడాదిపైగా అయ్యిందండి! ఇప్పుడవ్వంతా మానేసినాను."

వాణ్ణి నమ్మటమో, మానటమో తెలీలేదు కానున్నది కాకమానదు అని ధైర్యం తెచ్చుకొని, "ఎలా ఉంది మీ నాయనకు?" అన్నాను

"నారి కురుపు లేచి శలపేసిందండి! ఏడకీ తిరగటం లేదు!"

"ఇదుగో అంకులూ! ఇది తీసికొని, మీ నాయన కేపైనా మందులూ మాకులూ కొనియ్యి" అంటూ పది రూపాయల నోటు ఇచ్చాను. ఒద్దంటూంటే, బలవంతంగా ఇచ్చి పంపి వేశాను అంకులుగాణ్ణి! చెప్పులు దిట్టంగా, ఎఱ్ఱటి కుచ్చులతో, అందంగ ఉన్నయి. కిఱ్ఱు చెప్పులు! చిన్నప్పుడు ఇలాంటి జోడు కాలేజీకి వేసి కెళ్ళితే, అందరూ నావైపు వింతగా, మృగాన్ని చూచినట్టుగా చూచారు నేనైతే లెఖ్ఖ చేయలేదు గాని, నన్ను మాత్రం స్నేహితు లందరూ "ఒరేయి! కిఱ్ఱు జోడూ!" అని పిలవ సాగారు

* * * *

సాయంకాలం . "చెరువు వైపు వెళ్తున్నాను ఒస్తారా" అన్నాడు కృష్ణమూర్తి ఈ పల్లెటూళ్ళల్లో, పనిబాటల్లో, పగలంతా, ఎవరికి తీరిక ఉండదు నాతో మాట్లాడేందుకు, గంటయ్య శెట్టి తప్ప మరెవరూ లేరు. అదీ, అతని అంగడికి వెళ్తేనే! చిల్లర వ్యాపారం చూచుకొంటూ అవధానం చేసినట్టుగా నాతో కబుర్లాడుతాడు! ఇక ఈ కృష్ణమూర్తే నాకు తారకం!

"సరేపద "

ఊర భావిదాటి, తుమ్మల మధ్య డొంక గుండా తాటితోపు సమీపించాము సూర్యుడింకా అస్తమించ లేదు. సాయంకాలపు ఎండలో, తాటి ఆకులు మిలమిల్లాడు తున్నాయి గాలిలో ఊగుతూ, తాటి చెట్లు దయ్యాల్లాగా, వాటి ఆకుల్లోంచి వీచే గాలి చేసే శబ్దం, ఎవరో కనిపించని వ్యక్తి చేసే రోదనంలాగా ఉంది! కృష్ణమూర్తి ఏదో చెప్తున్నాడు నేను మాత్రం అంకులుగాణ్ణి గూర్చే ఆలోచిస్తున్నాను రాత్రికి దొంగతనానికి ఒస్తాడేమో! కృష్ణమూర్తిని అడిగితేనో? నా పిఱికితనాన్ని ఎలా బయట పెట్టుకోను! నా దగ్గఱ ఎక్కువేం లేదు. ఓ రెండొందలు మాత్రం ఉన్నాయి అయినా తెలిసి, తెలిసీ ప్రమాదంలో చిక్కుకోటం వివేక మెలా ఔతుంది?

నా గుండెలో దిగుళ్ళలాగా, చీకట్లు వ్యాపించ-సాగాయి. ఇంటి ముఖం పట్టాం

ఊర భావి దగ్గఱనుంచి తూర్పుగా తిరిగితే పోలేరమ్మ గుడి వొస్తుంది ఎందుకో గుడికి వెళ్లాలని పించింది అయినా, అక్కడ ఏముందని! ధూప దీప నైవేద్యాలు లేవు ఈ అమ్మవారికి ఏ పదేళ్ళకో జాతర జరుగుతుంది! కాని ఆ రోజు ఆమెకు అన్ని నాళ్ళకూ సరిపడే నైవేధ్యం లభిస్తుంది. లెఖ్ఖలేనన్ని ఏటలు! గుడికి ప్రహరి గోడ లేదు. ద్వారానికి తలుపు ల్లేవు. ఎదురుగా బలి పీఠం ఉంది. ఇక అమ్మవారు, నల్లగా, పెద్ద కళ్ళతో, చాచిన నాలుకతో, ఒక చేతో కత్తి, మరో చేత కపాలంతో, భయంకరంగా ఉంది ప్రజలకి ఏవో కోరికలు, ఏదో భయం, వాళ్ళు అమ్మవారికి మొక్కుంటారు. ఆమె వాళ్ళ కోరికలు తీరుస్తుంది. వాళ్ళు తమ మొక్కులు చెల్లించు కొంటారు

నేనూ మొక్కుకునేదా?

నాకు నవ్వు వొచ్చింది

"ఒచ్చే ఆదివారం అమ్మవారికి జాతర" అన్నాడు కృష్ణమూర్తి

* * * *

నా దగ్గఱ ఉన్న రెండొందల రూపాయిల్ని ఓ డబ్బాలో దాచి, పడమ టింటిలో, దేముడి గదిలో (అక్కడ నాలుగు పరాలు, మరో రెండు మట్టి బొమ్మలూ ఉన్నాయి– పోలేరమ్మలాగానే, వీళ్ళకి

ధూపదీప నైవేద్యాలు లేవు!) పెట్టి ఎత్తైనపీట కనపడకుండా పెట్టాను. బట్టలున్న హాండ్ బాగ్ మాత్రం- దానిలో పర్సు, పది రూపాయ లుంచి- హాల్లో ఉంచాను.

రాత్రి చాలాసేపు నిద్రపోలేదు ఆకాశంలో నక్షత్రాల్ని లెఖ్ఖగడుతూ గడిపాను ఎప్పుడు నిద్రపోయానో అర్ధరాత్రి- కుక్కలు మొరగటం ప్రారంభించేసరికి మెళుకువ వచ్చింది ఏదో కదిలినట్టు అలికిడి కాని, నేను కదలకుండా పడుకున్నాను లేచి నేను చేయగలిగిం దేమున్నది గనక? ఆరడుగుల అంకులుగాడితో యుద్ధం చేసి నేను గెలవ గలనా?

★ ★ ★ ★

తెల్లవారింది. పెట్టిన వస్తువులు పెట్టినట్టుగా ఉన్నాయి అంకులుగాడు రాలేదు! నాకు ధైర్యం ఒచ్చింది నా సర్పరజ్జు భ్రాంతిని తలుచుకొని నవ్వుకున్నాను

★ ★ ★ ★


ఆదివారం. ఈ రోజే పోలేరమ్మ జాతర ఊరంతా, అందంగా, కొత్త సొబగులు సంతరించు కొన్నట్టుగా ఉంది గుడి చుట్టూ దడి కట్టారు బయట చిన్న చిన్న దుకాణాలు వెలిసినాయి అందరూ, పెద్దలూ, పిన్నలూ, కొత్త కొత్త బట్టలతో కోలాహలంగా తిరుగు తున్నారు ఈ రోజు పొలం పనులన్నీ స్థంభించి పోయినట్లే! తమ తమ మొక్కుల్ని చెల్లించు కునేందుకు గుడివైపు భక్తులు సాగిపోతూంటే, వాళ్ళ వెంట గింజాకుంటూ వొస్తున్న కోళ్ళు, పొట్టేళ్ళు, విచారంగా, అవ్యక్త రోదనలు చేస్తున్నాయి గుడి నుంచి తప్పెట్ల దరువులు, కొమ్ముల సంగీతం, పెట్లదుమ్ముల మోత- వినిపిస్తున్నాయి పెట్లదుమ్ములంటే- పొడవాటి కట్టె చివర బిగించిన ఇనపగొట్టంలో గంధకం కూరి, మూతపెట్టి చిన్న రంధ్రం గుండా నిప్పంటిస్తారు అది భయంకరమైన శబ్దం చేస్తూ పేలుతుంది- ఇక రాత్రి దున్నపోతును బలి

# 'తమసోమా జ్యోతిర్గమయ'

ఇస్తారు ఒక్క వ్రేటుతో దాన్ని నరకాలి దాని ప్రేవులు మెళ్ళో వేసికొని, అన్నంలో నెత్తురు కలిపి, ఆ రుధిరాన్నాన్ని వీధులంట "పొలియో! పొలి" అంటూ కేకలు వేస్తూ చల్లుతారు వాళ్ళ కెవ్వరు ఎదురు పడకూడదు అందరూ తలుపులు బిగించుకొని, ఇళ్ళల్లో దాక్కుంటారు. తలుపు సందుల్లోంచి చూడాలన్నా భయం.

గుడిలో, అమ్మవారి కెదురుగా టెంకాయి చిప్పల్లా పొట్టేళ్ళ తలలు, మొండాలూ, కోళ్ళు పడి ఉన్నాయి భీభత్సంగా నెత్తురు మడుగులు, మడుగులుగా సాగి, సుడులు తిరిగి, కాల్వలుగా పారి, భయానకంగా కన్పిస్తున్నాయి అసలే భయంకరా- కారం ఒడలంతా రుధిరధరాలు స్రవిస్తోంటే, అమ్మవారు మరి భయంకరంగా కనిపిస్తోంది మనస్సంతా విహ్వలంకాగా, జుగుప్సతో బయటికి నడిచాను

ఈ రక్తస్రావం, ఈ జీవహింస ఎందుకు? మనలో చెలరేగే భయమూ, అశాంతియేనా ఇందుకు మూలం? అయితే ఆ సృష్టికర్త మనం చేసికొనే విన్నపాలు వింటాడా? అర్పించే నైవేద్యం స్వీక- రిస్తాడా? ఏమో! గజేంద్రుడి మొఱ విన్నాడట విష్ణుమూర్తి ఐతే, "ఒంటినిల్చి పురాణ పురుషులు కంటిమందురు గాని, కానరు భవరాకృతిన్' అని పోతన ఎందుకన్నాడు! ఆయన కనిపించినా, కనిపించకున్నా, ఈ దుఃఖాక్రందనలు ఆయనకి వినిపించినా, వినిపించక పోయినా, మానవుడి హృదయం ఆశాబద్ధమైనంత కాలం, అతని గుండెల్లో భయాందోళనలు చెలరేగేంత కాలం, దేవుడి అవసరం అతనికి తప్పదు! భయవిభ్రమాల వల్ల కలిగే ఒంటరితనాన్ని ఒంటరిగా, దేవుడు లేకుండా అతను ఎదిరించ లేడు!




దగ్గర్లో తప్పెటమోత, గజ్జలరవళి, మధురంగా వినిపిస్తోంది. తలకు పాగా చుట్టుకొని, బిగువైన పాంటూ, చేతులు లేని వేస్టుకోటూ ధరించి, కాళ్ళకు గజ్జలు, నొసట కుంకుమ రేఖలతో, తప్పెట మ్రోగిస్తూ, అందంగా నృత్యం చేస్తున్నాడు అంకులుగాడు! నెమిలిపించెం దాల్చి, కాళ్ళకు గజ్జలు కట్టుకొని, కమ్మగా మురళిగానం చేస్తూ, యమునా సైకతాల్లో మధుర మధురంగా నృత్యం చేసే గోపాలకృష్ణుడి దివ్యసుందర రూపం నా కనుల ముందర మెదిలింది! ఛీ!... ఛీ!.. తప్పెట వాయించే అంకులుగాణ్ణి మురళిగానం చేసే పరమాత్ముడితో ఉపమించటమా! నిజమే! పోలిక లేదు!

కాని, పెద్దలూ, పిల్లలూ, వయస్సులో ఉన్న పడుచులూ, అందరూ చుట్టూ చేరి తదేకంగా చూస్తున్నారు వాడి నృత్య విన్యాసాన్ని

★ ★ ★ ★

రాత్రి తొమ్మిది గంటలకు దున్నపోతును బలి యిచ్చి, నాలుగు వీధుల్లో అమ్మవారిని ఊరేగించి, మళ్ళీ ఆమెను గుడిలోకి చేరుస్తారు ఊరేగింపు ప్రారంభంలో, పెద కొమ్ము వేయాలని కొందరు, వేయకూడదని కొందరూ భక్తులందరూ రెండు తెగలుగా చీలిపొయ్యారు ఇది ఆచారం అంటే, ఇది ఆచారమని, పంతం ఎక్కువైంది చివికి, చివికి గాలివాన వచ్చేట్టుగా ఉంది ఎవరో వొచ్చి నన్నడిగారు నేనేం చెప్పేది? ఇన్ని ఏటలు తెగ నరుకుతూంటే, ఇన్ని అమాయిక జీవుల అంతిమ ఆక్రందనాలు నిశ్శబ్దంగా వింటూ, నిర్లిప్తంగా చూస్తూ, సాక్షిభూతంగా నుంచున్న అమ్మవారు- ఆమెకు ఎడకొమ్ము వేస్తే యేమి, పెదకొమ్ము వేస్తే యేమి? ఆమెకివన్నీ అఖ్ఖర్లేదసలు! కాని మనసులో ప్రోవు చేసికొన్న భయం – ఏం చేస్తే ఏమౌతుందో అన్న భయం – మనుష్యుణ్ణి విహ్వలుడిగా, కర్తవ్యతా విముఖిడిగా చేస్తాయి ఈ భయాన్ని నేనెలా తీర్చగలను?

ఇంటికి వచ్చి పడుకున్నాను నేను చేస్తున్న పని సరిఅయినదో కాదో నాకు తెలీటం లేదు. ఒక పక్క మళ్ళీ అక్కడకు వెళ్ళి వాళ్ళకు నచ్చ చెప్పాలనీ, మరో పక్క నే చేయగలిగిం దేమిలేదని.

అరగంట గడిచింది

తలుపు తెరుచుకొని ఎవరో లోపలికి వచ్చారు. మళ్ళీ తలుపు బిగించి, నా దగ్గఱకు వచ్చి, "తవరు నన్ను ఇప్పుడు కాపాడాలి" అంటూ అంకులుగాడు నుంచున్నాడు, కాళ్ళ దగ్గిర మోకరిల్లి

"ఏమైంది అంకులూ?"

"వాళ్ళు సంపాలని తరుము కొస్తున్నారు."

వీడేం చేయకపోతే, వాళ్ళెందుకు చంపాలను కుంటారు? ఎంత మందిని చంపి వచ్చాడో వీడు?

'నేనొర్ని సంపలేదు బాబయ్యా! వాళ్ళ మాట వినకుండా పెదకొమ్ము వేసి తప్పెట కొట్టాము! వాళ్ళు కట్టె లుచ్చుకొని, తరిమి తరిమి కొడ్తుం- డారు!"

ఎందుకో వాడి మాట నమ్మాలని పించింది నాకు

దీని వెనక ఎంతో కథ దాగి ఉంది దాన్ని తెలుసుకోటానికి ఇది సమయం కాదు నిశ్శబ్దంగా వాళ్ళని లోపల గదిలో దాచి ఒచ్చి పడుకున్నాను పది నిమషాల తరువాత ఎవరో తలుపు దబదబా బాదసాగారు తెరిచి, నే చెప్పిన సమాధానం విని, వాళ్ళు పలక్కుండా వెళ్ళిపోయారు

★ ★ ★ ★

అంకులుగాడు చెప్పిందంతా నిజం కాదు అంతా అబద్ధం కాదు. రెండు పక్కల వాళ్ళకి దెబ్బలు తగిలాయి. కాని ఒక తెగవారికి తగిలిన దెబ్బలు శరీరమ్మీద కంటె, వాళ్ళ "అహం' మీద, వాళ్ళ గౌరవ మర్యాదలపైన మరుసటి రోజు సాయంకాలానికల్లా వాడలోని ముసలీ, ముతకా, స్త్రీలు, పిల్లలూ ఎంతమందో బలిఐనారు. వెంకటాయి కూడా చచ్చాడు. అంకులుగాడు, పెళ్ళాం పిల్లలతో పరిగెత్తి పోయాడు!

★ ★ ★ ★

పన్నెండేళ్ళు గడిచాయి నేను రిటైరయ్యాను యాత్రలు చేయాలని ఉంది కాని ఒకసారి స్వంత వూరికి వెళ్ళి రావాలనుకున్నాను నిజానికి ఆ వూరుతో ఎలాంటి సంబంధమూ లేదు యిల్లమ్మాను, పొలం అమ్మాను. అయినా, ఒసారి వెళ్ళి రావాలని ఉంది ఏమ్మమకారమో!

★ ★ ★ ★

ఊరు కూడా ఇప్పుడు పెరిగి పోయింది 500ల

# 'తమసోమా జ్యోతిర్గమయ'

నుంచి, 5000ల గడప ఐంది. పోలీసు స్టేషను, హైస్కూలు, ఎలక్ట్రిసిటీ ఆఫీసు, ఇంజనీరు ఆఫీసు– హోటళ్ళూ, అంగళ్ళూ, అన్నిటికంటె ముఖ్యంగా, రామాలయం పెద్ద గుడిగా మారిపోయింది ఒక చర్చి, ఒక మసీదు కూడా వెలిశాయి

★ ★ ★ ★

పూటకూళ్ళ ఇళ్ళు తప్ప, లాడ్జీలు ఇంకా రాలేదు లక్ష్మినరసమ్మ హోటల్లో మకాం వేసి, ఊరు నాలుగు మూలలా తిరిగి వొచ్చాను రాత్రి భోజనం చేస్తోంటే, "రేపుంటారా?" అని అడిగింది.

"ఏం పని లేదు వెళ్దామను కుంటున్నాను" అన్నాను

"పోనీ, అర్జంటు పని లేకపోతే, రేపు ఆగండి. శ్రీరామ నవమి ఉత్సవాలు, ఈ నడుమ బాగా చేస్తున్నారు చూచి పోదురుగాని"

"అదేమిటి? శ్రీరామ నవమి దాటిం తరువాతేగా నేను బయలు దేరింది?"

"నవమి నుండి వారం రోజులు చేస్తారు. రేపు బ్రహ్మాండమైన ఊరేగింపు, ఆఖరు రోజు అదే!"

నన్నుండమంది, నరసమ్మ తన గిరాకీ కోసం కాదన్న మాట, పరాయి ఊరివాళ్ళు, ఈ వూరి విశేషాలు చూచి ఆనందించాలని ఆమె కోరిక కాబోలు

★ ★ ★ ★

నిద్దర్లేచి గుడివైపు బయలు దేరాను విశేషాలు ఏమున్నాయో అని

ఎత్తైన ప్రహరీ గోడ. గర్భ గుడిపై ఎత్తైన విమానం పెద్ద ధ్వజ స్థంభం ఇత్తడి రేకులు తాపిన ద్వార బంధాలు సజీవ కళతో ఉట్టి పడే విగ్రహాలు సీతా లక్ష్మణ హనుమత్సమేతుడైన శ్రీరామచంద్ర-మూర్తి దివ్య మంగళకరంగా ఉన్నాడు


వాకిట్లో– కబీరుదాసట. ఏదో ముఖ్య ప్రచారక్‌గా ఉంటున్నాడుట తనకు తానే పరిచయం చేసికొని, తమ సంస్థ సంఘానికి, మతానికి చేస్తున్న సేవను గూర్చి చెప్పసాగాడు

నేను శాంతంగా విన్నాను

"ఐదు గంటలకు ఊరేగింపు. అంతకు ముందే పూజ ఐపోతుంది. పూజకు మాత్రం తప్పకుండా రాండి' అంటూ అభివాదం చేసి వెళ్ళి పోయాడు

★ ★ ★ ★

నేను పూజకు వెళ్ళ లేదు. ఊరేగింపుకు వెళ్ళ లేదు సిగరెట్లు కోసం బయలు దేరితే, ఎక్కడా అంగళ్ళే కనిపించ లేదు మసీదు వీధిలో ఓ చిన్న అంగడి మాత్రం తెరిచి ఉంది సిగరెట్లు అంటించుకొని, నుంచొన్నాను. ఇంతలో ఊరేగింపు దగ్గిరైంది చేతిలోని సిగరెట్టు కిందపడేసి స్వామివారికి దణ్ణం



# మహాభక్తుల భక్తి భావం

## ధర్మపథం



భగవద్భక్తులు లెక్కలేనంత మంది ఉంటారు పురాణ ప్రసిద్ధులైన పరమ భాగవతోత్తములు మాత్రం కొలది మంది మాత్రం ఉన్నారు వారు "ప్రహ్లాద నారద పరాశర పుండరీక -" ఇత్యాది శ్లోకంలో చెప్పబడి ఉన్నారు వారిలో తండ్రికి విరుద్ధంగా శ్రీహరిని స్తుతిస్తూ, జనకుని వల్ల పెక్కు కష్టాలకు లోనయియున్నా, సర్వదా శ్రీహరినే ధ్యానిస్తూ ప్రాచీన భక్తుల్లో అగ్రస్థానాన్ని ఆక్రమించాడు ఆతడు పానీయం త్రాగుతున్నా, భుజిస్తున్నా, నడుస్తున్నా -నిద్రిస్తున్నా - సర్వకాల సర్వావస్థల యందూ విష్ణువునే ధ్యానించేవాడు నారదాదులున్నూ ఇటువంటివారే!

ఈ కోవకు చెందినవారే విశిష్టాద్వైత మతానికి చెందిన పన్నిద్దరాళ్వార్లు వారిలో రాజుగా ఉండిన కులశేఖరాళ్వారు, రామాయణం వింటూ, శ్రీరాముడు రావణుని పైకి యుద్ధానికి వెళ్లే సంఘటన, అప్పుడు జరుగుచున్నట్లే భావించి, శ్రీరామునికి సహాయంగా తానూ సైన్యాన్ని సమకూర్చుకొని యుద్ధానికి బయలుదేరాడట! ఆయన విష్ణు భక్తి అట్టిది! ప్రగాఢమైన ఆ విష్ణుభక్తి, ఆయన ముకుందమాలలో తన శరీరావయవాలను ప్రబోధిస్తూ చెప్పిన మనోహరమైన శ్లోకం వల్ల వ్యక్తమవుతూ ఉన్నది

ఆయన ఈ విధంగా ప్రబోధించారు -

"జహ్వే కీర్తయ కేశవం, మురరిపురి
చేతో భజ, శ్రీధరం
పాణి ద్వంద్వ సమర్చయా, చ్యుత
కధాః
శ్రోత్రద్వయ, త్వం శృణు,
కృష్ణం లోకయ లోచన ద్వయ, హరే
ర్గచ్ఛాంఘ్రి యుగ్మాలయం,
జిఘ్ర ఘ్రాణ! ముకుంద పాద
తులసీం
మూర్ధన్! నమాధోక్షజమ్"

"ఓ నాలుకా! కేశవుని స్తుతించు, మనస్సా!మురారిని సేవించు, హస్తములారా! శ్రీధరుని పూజించండి చెవులారా! అచ్యుతుని కధలను వినండి కన్నులారా! శ్రీకృష్ణుని దర్శించండి పాదములారా! శ్రీ విష్ణుదేవుని ఆలయానికి నడవండి నాసికా! ముకుందుని పాదములపై ఉంచబడిన తులసిని వాసన చూడు శిరస్సా! అధోక్షజునికి నమస్కరించు" అని దీని అర్థం

పరమ భక్తాగ్రేసరులు తమ తమ అవయవాలను, వాని వాని పనుల నుండి మళ్లించి, శ్రీహరి సేవయందే ఆసక్తాలయి ఉండేటట్లు చేస్తారు ఇది వారి సహజగుణం

-బులుసు వేంకట రమణయ్య

---

పెట్టి నంచున్నాను. కిళ్ళీ కొట్టువాడు, కొట్టు కట్టేసి, "మీ రెవరో కొత్త వాళ్ళ లాగున్నారు ఇక్కడ నుంచి తొరగా వెళ్ళండి. ఈ రోజు ఏదో గొడవ జరిగేట్టుంది' అన్నాడు

పన్నెండేళ్ళ జాతర దగ్గిఱ నుంచి నన్ను పరిగెత్తించిన పిరికితనం ధైర్యంగా మారి, అక్కడే నుంచో మంది

ఊరేగింపు మసీదు ముందుకు వచ్చి ఆగిపోయింది ఏమిటో తర్జన భర్జనలు ఎక్కడ-నుంచో కట్టెలతో, కత్తులతో వంద మంది వచ్చారు ఎక్కడి వాళ్ళక్కడ పరిగెత్తటం ప్రారంభించారు క్షణంలో అది యుద్ధభూమిగా మారి పోయింది.

నా కెటు పోవటానికి తోచలేదు ఎక్కడన్నా తెరచిన ఇల్లు ఉంటే పోదామను కుంటుండగా, ఓ గడ్డం వ్యక్తి ఎక్కడి నుంచి వచ్చాడో నా చేయి పుచ్చుకొని ఓ ఇంట్లోకి లాక్కు వెళ్ళాడు!

నాకు ముచ్చెమటలు పోయసాగాయి ఇంట్లోకి తీసి కెళ్ళి ఎవ్వరు చూడకుండా చంపాలను కున్నాడా?

కుర్చీ చూపించి, కూర్చోమని చెప్పి పకపకా నవ్వటం ప్రారంభించాడు నా భయం చూచి నవ్వుతున్నాడా? లేక నవ్వుతూ, నవ్వుతూ, నన్ను నరికి వేస్తాడా?

కాని ఆ నవ్వును ఎక్కడో చూచినట్టుంది! ఎక్కడ చూచాను?

నేనలాగే గుడ్లప్పగించి చూస్తుంటే, సార్! మీకు అంకులుగాడు గుర్తున్నాడా?' అన్నాడు

నా మనస్సులో, వాడి నాట్యం, వాడి భయం, వాళ్ళ నాన్న చావు అన్నీ ఒక్కసారి మెదిలాయి

ఆ అంకలుగాడే ఈ ఖాదర్ మొహిద్దీన్!'

* * * *

ఇది కలో నిజమో తెలీలేదు నాకు ఎదురుగా నుంచొని, 12 ఏళ్ళ చరిత్ర చెప్పసాగాడు వాళ్ళ నాన్నను వాళ్ళిలా చంపింది, నిరాశ్రయంగా వాళ్ళిలా బాదపడింది, మతం మార్చుకొని, అదే వూళ్ళొ తనెలా మరానాగా బ్రతగ్గలిగింది

ఓరి భగవానుడా! ఇది ఆనాటి జాతర సృష్టించిన, విష వృక్షమేనా! ఈ దేశానికి ఎన్నటికీ మోక్షం లేదా? యుగ యుగాలుగా సాగుతున్న సంగ్రామమేనా ఇది? ఏ నాటికైనా- ఈ అజ్ఞాన తిమిరం అంతరించి పోతోంది అది ఎన్నేళ్ళైనా కాని, వెలుగు తప్పకుండా వస్తుంది □